సంపుటి :03 | సంచిక :86 | పేజీలు :06 | www.aksharadarbar.com

అక్షర దర్బార్
Voice of the People

బుధవారం 6, మే 2026

వెల ₹5

## డెడ్ లైన్ 15

- సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ రాహుల్ శర్మ
- చలువ పందిళ్లు, బట్టలు మార్చు గదులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు
- నదిలోకి వెళ్లేందుకు తాత్కాలిక రహదారి నిర్మించాలని స్పష్టం
- పనుల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష

02

# కమిషనర్ కల్లోలం

- ఉద్యోగుల మధ్య విభేదాలు
- ఎన్నికల విధుల చెల్లింపుల లొల్లి
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనం
- అస్తవ్యస్తంగా పరకాల మున్సిపల్ పాలన

03

అక్షరదర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీలో పరిపాలన గాడి తప్పిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాల్సిన అధికారులు, కార్యాలయంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలి కారణంగానే ఉద్యోగుల మధ్య విభేదాలు పెరిగి కార్యాలయంలో అల్లకల్లోల వాతావరణం నెలకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ఉద్యోగుల మధ్య నెలకొన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన చెల్లింపుల విషయంలో స్పష్టత ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.





# కాంగ్రెస్ సర్కారుపై రైతు సంగ్రామం

04

## నేడు హనుమకొండలో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

- హంటర్ రోడ్ లో సర్వం సిద్ధమైన సభా ప్రాంగణం
- పరిశీలించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు
- సభకు హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతుల పట్ల ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే సదస్సు లక్ష్యం

రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండలో బుధవారం రైతు సంగ్రామ సదస్సు నిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. హంటర్ రోడ్డులోని గ్రీన్ ఉడ్ స్కూల్ పక్కన ముస్తాబైన సభా ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభం కానుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు హనుమకొండలో రైతు డిక్లరేషన్ సభ నిర్వహించింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని పనిచేస్తుందని ప్రకటించింది. ఈ క్రమంలో అనేక హామీలు ఇచ్చింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు హనుమకొండ రైతు డిక్లరేషన్ ప్రకారం హామీలను అమలు చేయడం లేదని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ సభ నిర్వహించిన హనుమకొండలోనే రైతు సంగ్రామ సదస్సు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

– అక్షరదర్బార్, హనుమకొండ

## అన్నదాతకు అండగా ప్రజా ప్రభుత్వం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హనుమకొండలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క
- రేపటి వరకు సాగనున్న వ్యవసాయ ప్రదర్శన

03



## శంకర్ గౌడ్ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

- రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేత

03



# ఉన్నత విద్యతోనే సమాజంలో గుర్తింపు

- లక్నేపల్లి గ్రామ సర్పంచ్ ఐలోని రజితఅశోక్
- లక్నేపల్లి ప్రభుత్వ పాఠశాలలో టెన్త్ టాపర్ విద్యార్థులకు సర్పంచ్ సన్మానం

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని లక్నపల్లి గ్రామ సర్పంచ్ ఐలోని రజితఅశోక్ విద్యార్థులకు సూచించారు మంగళవారం మండలంలోని లక్నపల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ రజిత అశోక్ ఆధ్వర్యంలో సన్మానం చేసి ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భావి భారత నిర్మాతలని అన్నారు. విద్యార్థులు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివి కష్టపడి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా ఈ పాఠశాలలో 99% రిజల్ట్ సాధించినందుకు వారికి మరియు అధ్యాపక బృందానికి గ్రామ ప్రజల తరపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల మొదటి బహుమతి కుమారి కత్తి అంజలి కి ప్రోత్సాహకాంగా పదివేలు. రెండవ బహుమతి ఈ పిండి రామ్ చరణ్.కి రూ.5016, మూడో బహుమతి ఎస్.కె సమరీన్ గారికి 3016 రూపాయలు నగదు ప్రోత్సాహం అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు లక్నేపల్లి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాత లు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్ గ్రామ ప్రజలు జెడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# 15 డెడ్ లైన్



- సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ రాహుల్ శర్మ
- చలువ పందిళ్లు, బట్టలు మార్పు గదులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు
- నదిలోకి వెళ్లేందుకు తాత్కాలిక రహదారి నిర్మించాలని స్పష్టం
- పనుల పురోగతిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష

అక్షరదర్బార్, భూపాలపల్లి : సరస్వతి అంత్య పుష్కరాల పనులను ఈనెల 15వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈనెల 21 నుంచి సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనుల పురోగతిపై ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, అటవీ, రవాణా, వైద్య, ఇరిగేషన్, అగ్నిమాపక, విద్యుత్, మత్స్య, ఆర్టీసీ, మిషన్ భగీరథ, దేవాదాయ, పీఆర్, కేఎంకే తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖలవారిగా చేపట్టిన పనులు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు చలువ పందిళ్లు, బట్టలు మార్పు గదులు, దివ్యాంగుల కొరకు బ్యాటరీ ఆపరేటెడ్ వాహనాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి సరస్వతి ఘాట్ వరకు బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. రహదారుల్లో గుంతలు లేకుండా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా పరిశీలించి రహదారుల మరమ్మతులు చేపట్టాలని అన్నారు. నదిలోకి వెళ్ళడానికి తాత్కాలిక రహదారి నిర్మాణంతో పాటు క్వయర్ మాట్స్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. సిబ్బందికి వసతి సౌకర్యం కల్పనకు ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. వ్యర్థాల తరలింపునకు ట్రాక్టర్లు, బ్లీచింగ్ అందుబాటులో ఉంచాలని డీపీఓకు, బస్ స్టాండ్ వద్ద విద్యుత్, ప్రయాణికుల కొరకు షెడ్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. హారతి, తెప్పోత్సవం కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని దేవాదాయ అధికారులకు సూచించారు. ఆహ్వాన పత్రికలు తయారు చేయాలని, దేవాలయాన్ని అందంగా విద్యుద్దీకరణ చేయాలని ఆదేశించారు. రెస్క్యూ టీములు ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు.

# గంజాయి ముఠా గుట్టురట్టు




- ముగ్గురు నిందితుల అరెస్ట్
- 2.310 కిలోల గంజాయి, బైక్ స్వాధీనం
- నిందితుల్లో ఇద్దరు మైనర్లు

అక్షరదర్బార్, కొత్తపల్లిగోరి: జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు కొత్తపల్లిగోరి పోలీసులు జరిపిన మెరుపు తనిఖీల్లో ముగ్గురు గంజాయి రవాణాదారులు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి సుమారు రూ.లక్ష విలువైన 2.310 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఉదయం విశ్వసనీయ సమాచారం అందుకున్న సీఐ కర్ణాకర్ రావు పర్యవేక్షణలో, ఎస్ఐ సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి తన బృందంతో కలిసి కొత్తపల్లిగోరి మండలం జెంషెడ్ బేగ్ పేట బ్రిడ్జ్ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ పల్సర్ బైక్‌పై వస్తున్న ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. నిందితులు బైరగాని గణేష్ (16) రేగొండ గ్రామం (మైనర్), పాయం వర్షిత్ (17) తాడ్వాయి మండలం, నర్సాపూర్ (విద్యార్థి – మైనర్). బీస ప్రవీణ్ (23) వెంకటేశ్వర్లపల్లి (డ్రైవర్).

## ఒడిశా నుండి అక్రమ రవాణా

నిందితులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశతో ఒడిశా రాష్ట్రం మల్కాన్‌గిరి సరిహద్దుల నుండి గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించారు. అక్కడ తక్కువ ధరకే కొని, కొత్తపల్లిగోరి పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు తరలిస్తుండగా పట్టుబడ్డారు. పోలీసులు గంజాయితో పాటు మూడు మొబైల్ ఫోన్లు, రవాణాకు ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేశారు. "యువత మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు. జిల్లాలో గంజాయి విక్రయించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు. ఈ నెట్‌వర్క్‌లో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నాం." అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి న్యాయస్థానానికి హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# గోవులను రక్షించే క్రమంలో చట్టాలను అతిక్రమించొద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

అక్షరదర్బార్, హనుమకొండ: గోవుల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాలను అతిక్రమించ వద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. మూగ జీవాల అక్రమ రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వరంగల్ కమిషనరేట్ పరిధిలోని గో రక్షణ కమిటీలతో వరంగల్ ఆయన మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా మూగ జీవాల అక్రమ రవాణా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గో రక్షణ సమితి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పరిధిలో గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించబడుతాయని, ఇందుకోసమని ప్రత్యేకంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలి కాని గోవులను రక్షించాలనే క్రమంలో గో రక్షణ కమిటీ సభ్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, ముఖ్యంగా ఇదే సమయంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాలను అడ్డుకునేందుకు రక్షణ కమిటీ సభ్యులు వాహనాలపై, రవాణా చేస్తున్న వాహనాన్ని వెంబడిస్తూ వేగంగా వాహనాలను నడపటం చాలా ప్రమాదకరమని, అక్రమంగా మూగ జీవాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకునే సమయంలో నిందితులు దాడులకు పాల్పడే అవకాశాలతో పాటు శాంతి భద్రత సమస్యలు రావచ్చని, మీరు కూడా ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్‌కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపీఎస్ మనిషా నేహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీంశర్మ, సతీష్ బాబు, రవీందర్ రెడ్డితో పాటు ఇన్ స్పెక్టర్లు, ఎస్ఐలు, గో రక్షణ, బంజరంగ్, విశ్వహిందు పరిషత్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమిషనర్ కల్లోలం

- ఉద్యోగుల మధ్య విభేదాలు
- ఎన్నికల విధుల చెల్లింపుల లొల్లి
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనం
- అస్తవ్యస్తంగా పరకాల మున్సిపల్ పాలన




అక్షరదర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీలో పరిపాలన గాడి తప్పిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాల్సిన అధికారులు, కార్యాలయంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలి కారణంగానే ఉద్యోగుల మధ్య విభేదాలు పెరిగి కార్యాలయంలో అల్లకల్లోల వాతావరణం నెలకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ఉద్యోగుల మధ్య నెలకొన్న విభేదాలు బహిర్గతమయ్యాయి. ఎన్నికల డ్యూటీలకు సంబంధించిన చెల్లింపుల విషయంలో స్పష్టత ఇవ్వకుండా సమావేశం నిర్వహించడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పరకాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులకు ఎన్నికల విధుల్లో పాల్గొన్నందుకు రావలసిన డబ్బులు ఇప్పటివరకు అందకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఓ అధికారి ఎన్నికల విధులకు హాజరుకాకుండా తన పేరు చెల్లింపుల జాబితాలో లేదంటూ తోటి ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేయగా, కమిషనర్ అతనికే మద్దతు పలికినట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సమస్యను సమసిపర్చాల్సిన కమిషనర్ పక్షపాత ధోరణితో వ్యవహరించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారిందని చెబుతున్నారు. ఆ అధికారికి ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సహకరిస్తూ ఉద్యోగుల అంతర్గత విషయాలపై చర్చలు చేస్తున్నట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికే అధికారులు సర్వీస్ విషయాల్లో జోక్యం చేసుకుంటూ కార్యాలయంలో గందరగోళానికి కారణమవుతున్నారని ఉద్యోగులు విమర్శిస్తున్నారు. కమిషనర్ అలాంటి వ్యవహారాలను అరికట్టకుండా మౌనంగా ఉండటం వల్లే పరిస్థితి ఇంతదూరం వచ్చిందని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కమిషనర్ పనితీరుపై సమీక్ష నిర్వహించి మున్సిపాలిటీని గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## శంకర్ గౌడ్ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

- రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేత

అక్షరదర్బార్, నర్సంపేట : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మంగళవారం పరామర్శించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలోని శంకర్ గౌడ్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎంపీ మలోతు కవిత తదితరులు ఉన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. "కేసీఆర్ గారి హయాంలోనే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నాం. అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని, పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, రెండున్నర ఏళ్లు గడిచినా పట్టించుకోలేదు." ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ శంకర్ గౌడ్ ఆత్మహుతికి పాల్పడటం అత్యంత బాధాకరమని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు."మేము పరామర్శకు వస్తున్నామని తెలిసి, ఇన్ని రోజుల తర్వాత ప్రభుత్వం రూ.10 లక్షల సాయాన్ని ప్రకటించింది. ఆర్టీసీ కార్మికులు ఎవరూ ధైర్యం కోల్పోయి శంకర్ గౌడ్ లాగా ప్రాణత్యాగాలు చేయవద్దని, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు.

## గీతా కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన ఘనపూర్ ఎస్సై

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు నేరెళ్ల మొగిలి గౌడ్ సోమవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఘన్ పూర్ ఎస్సై అశోక్. మృతదేహాన్ని సందర్శించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, మృతుడి కుమారుడు వెంకటేష్ మొగుల్లపెల్లి పోలీస్ స్టేషన్ ప్రైవేట్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు మృతి చెందిన నేరెళ్ల మొగిలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఘన్పూర్ ఎస్సై అశోక్ తో పాటు కాంగ్రెస్ నాయకులు రఫీ మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య సర్పంచ్ నయనకంటి మమత ప్రభాకర్ రెడ్డి బజ్జురి వీరన్న తదితరులు పాల్గొన్నారు



# అన్నదాతకు అండగా ప్రజా ప్రభుత్వం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హనుమకొండలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, సురేఖ, సీతక్క
- రేపటి వరకు సాగనున్న వ్యవసాయ ప్రదర్శన



అక్షరదర్బార్, హనుమకొండ : రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుందని, తమది అచ్చంగా 'రైతు పక్షపాతి' ప్రభుత్వమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మూడు రోజుల రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సభా వేదికపై మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "ఇప్పటి వరకు 25 లక్షల మంది రైతులకు రూ. 21 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేసి అండగా నిలిచాం. సన్న వడ్లకు రూ. 500 బోనస్, ఎకరాకు రూ. 12,000 రైతు భరోసా వంటి పథకాలతో వ్యవసాయాన్ని లాభదాయకంగా మారుస్తున్నాం" అని పేర్కొన్నారు.

– అండగా నిలుస్తున్నాం.. మంత్రులు సురేఖ, సీతక్క

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలోనే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, వరంగల్ వేదికగా జరుగుతున్న ఈ మేళా రైతులకు నూతన సాంకేతికతను పరిచయం చేసే గొప్ప వేదిక అన్నారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని, సబ్సిడీపై అందుతున్న యంత్రాలను వినియోగించుకోవాలని సూచించారు.

- ఆకట్టుకున్న 150 స్టాల్స్

మేళాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి ఏర్పాటు చేసిన 150 స్టాల్స్‌ను మంత్రులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక సాగు యంత్రాలు, విత్తన రకాలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, సత్యశారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారుపై రైతు సంగ్రామం

## నేడు హనుమకొండలో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

- హంటర్ రోడ్ లో సర్వం సిద్ధమైన సభా ప్రాంగణం
- పరిశీలించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు
- సభకు హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రైతుల పట్ల ప్రభుత్వ విధానాలను ఎండగట్టడమే సదస్సు లక్ష్యం

అక్షరదర్బార్, హనుమకొండ : రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండలో బుధవారం రైతు సంగ్రామ సదస్సు నిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. హంటర్ రోడ్డులోని గ్రీన్ ఉడ్ స్కూల్ పక్కన ముస్తాబైన సభా ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభం కానుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు హనుమకొండలో రైతు డిక్లరేషన్ సభ నిర్వహించింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని పనిచేస్తుందని ప్రకటించింది. ఈ క్రమంలో అనేక హామీలు ఇచ్చింది. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు హనుమకొండ రైతు డిక్లరేషన్ ప్రకారం హామీలను అమలు చేయడం లేదని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తుంది. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ వంద శాతం చేయలేదని, రైతు భరోసా ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.15000 చొప్పున ఇస్తామని చెప్పి తీరా రూ.12వేలకు తగ్గించి అది కూడా సమయానికి ఇవ్వడం లేదని పేర్కొంటుంది. సన్నధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం లేదని ఆరోపిస్తుంది. ధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వం సరిగా కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ సభ నిర్వహించిన హనుమకొండలోనే రైతు సంగ్రామ సదస్సు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది.

### సిద్ధమైన వేదిక

ఈ మేరకు హనుమకొండ హంటర్ రోడ్ లోని గ్రీన్ ఉడ్ స్కూల్ పక్కన రైతు సంగ్రామ సదస్సు వేదికను సిద్ధం చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రైతులను ఈ సదస్సుకు తరలించేందుకు సన్నాహాలు చేసింది. ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్ రావు, బండా ప్రకాష్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయభాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, తాటికొండ రాజయ్య, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, యాదవరెడ్డి భరత్ కుమార్ రెడ్డి తదితరులు రైతు సంగ్రామ సదస్సు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి బృందం సోమవారం నుంచి స్వయంగా పర్యవేక్షించింది.





### ఒకరోజు ముందే కేటీఆర్

సదస్సుకు హాజరు కావడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయలుదేరి వరంగల్ కు వచ్చారు. మార్గమధ్యంలో తమ పార్టీ నేతలతో కలిసి ధాన్యం, మొక్కజొన్నల కేంద్రాలను సందర్శించి ఆయా కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులతో మాట్లాడారు. కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సాయంత్రం నర్సంపేట మండలం ముత్తోజిపేట సందర్శించి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తర్వాత హనుమకొండకు చేరుకుని వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి హనుమకొండలోనే కేటీఆర్ బస చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఆయన రైతు సంగ్రామ సదస్సుకు హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రభుత్వం మంగళవారం నుంచి గురువారం వరకు హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా నిర్వహిస్తుండటం, ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన జరగనుండటం, బుధవారం హనుమకొండలో బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు నిర్వహిస్తుండటం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది.

---

## మొగుళ్ళపల్లిలో మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిని శ్రీహరి గౌడ్ రావిశెట్టి రమేష్ గుడిమల్ల రమేష్ దేవునూరి కుమార్ బొల్లేని రవికుమార్ ముడుపు రవీందర్ వార్డు సభ్యులు చిలుక మారి శ్రీనివాస్ ఆర్షం మహేష్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## మోడీ సభ విజయవంతం చేయాలి

- బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో పిలుపు

అక్షరదర్బార్, పరకాల: భారతీయ జనతా పార్టీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజక ుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు గుజ్జ సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 10న నిర్వహించనున్న ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, వెంటనే మక్కజొన్న, వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా నాయకులు స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబు యాదవ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల దేవరాజ్, మండల ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నర్సయ్య, మండల కోశాధికారి ఎదునూరి లింగయ్య, నాయకులు పి. మల్లారెడ్డి, ఎన్. కొమురయ్య, జె. లింగయ్య, జి. శ్రీనివాస్ రెడ్డి, డి. నగేష్, నవీన్, లింగరావు, బూత్ అధ్యక్షులు కె. సురేష్, టి. కుమారస్వామి, వి. బిక్షపతి, సిహెచ్. మహేందర్ రెడ్డి, ఎం. భగత్, పి. రాంబాబు, సంపత్ పాల్గొన్నారు.



# రేణుకఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

అక్షర దర్బార్, చిట్యాల : గౌడ కులస్తుల కులదైవం రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజల అందరి మీద ఉండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూపాల పెల్లి నియోజకవర్గం ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి వేడుకుంటూ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి 5వ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజుల నుండి ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి గారు రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేశారు అనంతరం కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి కృపతోనే వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవితాలు సుఖమయంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అనంతరం కమిటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తి రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు బుర్ర రాజకుమార్ గుర్రపు రాజు బుర్ర నరేష్ అందాల పెల్లి శ్రీనివాస్ బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ చింతల రాజేందర్ వల్లాల ప్రవీణ్ గుండా మణికుమార్ కిసారపు ప్రభాకర్ పెరుమాండ్ల రాజు బుర్ర రాహుల్ బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జీవీఆర్ జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో బుధవారం భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి గారి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ గారు బిఅర్ఎస్ మండల యూత్ అధ్యక్షలు తౌటం నవీన్, టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పాండాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, జంబల చంద్రమౌళి సాద మల్లయ్య, దామెర రాజు, చందు, కైలాపూర్ సర్పంచ్ కొడారి ఓదెలు, వేముల హరీష్, పుల్లూరి నారాయణరావు, జెట్టి కుమార్, చేరి రవీందర్, ముడుతన పెల్లి రాజు, మెడిపెల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మే 12న నర్సంపేటలో ఓంకార్ శతజయంతి ముగింపు బహిరంగ సభ

- ప్రభుత్వ వైఫల్యంతో అరిగోస పడుతున్న మొక్కజొన్న రైతులు
- ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట,అక్షర దర్బార్ @ప్రజా సంక్షేమం పేరుతో వినాశనకర విధానాలను అమలు చేస్తూ పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్న పాలకులకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈ క్రమంలో ఈనెల 12న నర్సంపేటలో జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో మీడియా సమావేశం వరంగల్ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రచార ఆర్భాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని పత్తి పంట దెబ్బతిని దిగుబడి లేక అప్పుల పాలైన రైతాంగం జిల్లాలో లక్ష ఎకరాలలో మొక్కజొన్న పంటను పండించి మార్కెట్లో అమ్ముదామంటే కనీస మద్దతు ధర రాని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాగా వారి వ్యక్తి స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని సంపద అందరికీ కాకుండా కొందరికే చెందే విధంగా ప్రశ్నిస్తే అణిచివేతకు గురయ్యే విధంగా చట్టాల రూపకల్పన జరుగుతున్నదని ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విలువలను త్యాగాలను ఆదర్శాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం కమ్యూనిస్టులు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యం కావాలని అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ బలంగా కోరుకున్నాడని ఆ క్రమంలో తన వంతు ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగించాడని వారి ఆశయాలను ముందు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని అందులో భాగంగా కామ్రేడ్ ఓంకార్ గారి శత జయంతి వార్షికోత్సవ ముగింపు సభను మే 12న నర్సంపేట పట్టణంలోని సిటిజెన్ క్లబ్ ఆవరణలో జరుపుతున్నట్లు దీనికి పార్టీ జాతీయ రాష్ట్ర నాయకత్వం వివిధ కమ్యూనిస్టు వామపక్ష పార్టీల రాష్ట్ర నాయకులు హాజరై ప్రసంగిస్తారని కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మే 12న జరిగే బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి నర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ ఎగ్గేని మల్లికార్జున్ మహమ్మద్ మెహబూబ్ భాష దామెర రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో చరిత్రకు సమాధి

- వేల ఏండ్ల కిందటి శివాలయం ధ్వంసం
- కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ప్రతిష్టించిన పురాతన ఆలయం



ఖానాపురం, అక్షర దర్బార్ : వేల ఏండ్ల కిందట కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు ప్రతిష్టించిన మట్టి కోటలోని పురాతన శివాలయం నేడు నేల మట్టమైంది. అభివృద్ధి పేరిట నిర్ధాక్షిణ్యంగా ఏండ్ల చరిత్రను సమాధి చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు పురాతన శివాలయం అడ్డం వచ్చిందా.. బడిలో గుడి ఉంటే నష్టం ఏముంది అంటూ వస్తున్న స్థానికుల ప్రశ్నలకు సమాధానం లేకుండా పోయింది

**చర్చలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల..**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి తీసుకువచ్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇప్పుడు వార్తల్లో నిలిచింది. కాకతీయ రాజు ప్రతాప రుద్రుడి కాలానికి చెందిన పురాతన శివాలయాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ కాంట్రాక్టరు కూల్చి వేయడమే కారణంగా ఉంది. నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని అశోకనగర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా స్కూల్ తో గ్రామం విద్యా హబ్ గా విద్యాభివృద్ధి కేంద్రంగా ఉంది. ఇప్పటికే గ్రామంలో సైనిక్ స్కూల్, కస్తూర్బా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉండగా స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల సైతం మంజూరు అయింది' దీంతో అశోకనగర్ గ్రామం నర్సంపేట నియోజకవర్గానికే తలమానికంగా నిలిచింది. అయితే భవన నిర్మాణ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పురాతన గుడి నిర్మాణం తొలగించే ప్రయత్నం చేయడమే ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. కాగా "కాగా గతంలో పురావస్తు శాఖ నుండి గుడి అభివృద్ధి కోసం అనుమతులు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో పురావస్తు శాఖ నుంచి కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయా.. లేక అదే స్థలంలో తిరిగి కాంట్రాక్టర్ గుడి పునః నిర్మాణం చేస్తారా అనేది చూడాలి.

# కష్టపడ్డ కార్యకర్తలకు గౌరవం కల్పిస్తాం

- పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు, గౌరవం వచ్చేలా కృషి చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల నియోజకవర్గ పరిధిలోని సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల, గ్రామ అధ్యక్షుల పదవులకు ఎవరికి అవకాశం వచ్చినా గౌరవించాలని, గ్రామాల్లో ప్రతి కార్యకర్త అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.జనాభా, కులాల మెజార్టీ ఆధారంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీని విమర్శిస్తేనే నాయకులు అవుతారనే భావన సరైంది కాదని, అలాంటి ఆలోచనలు వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. అవకాశం రాని వారు నిరుత్సాహపడవద్దని, భవిష్యత్తులో అందరికీ అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

అక్షర దర్బార్,పరకాల: ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి సారథ్యంలో, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పర్నం మల్లారెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోలపాక చెరాలు (చందు) , పరకాల పట్టణ అధ్యక్షుడిగా ఒంటేరు శ్రవణ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎ న్నిక య్యారు. నూత న ంగా ఎన్నికైన పట్టణ, మండల అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.



పర్నం మల్లారెడ్డి



శ్రవణ్ కుమార్



చేరాలు (చందు)